క్లుప్తంగా

హనుమాన్ ఆలయానికి రూ.2 లక్షల విరాళం



బాన్సువాడ: కొల్లూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్‌రావు గురువారం రూ.2 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రజా సేవలో ఉన్న సంతృప్తి మరేదానిలో లేదని అన్నారు. తన జీవితం ప్రజా సేవకే అంకితమని అన్నారు. విరాళం అందజేసిన శ్రీనివాస్‌రావును గ్రామస్తులు సన్మానించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాత బాలకృష్ణ, గ్రామస్తులు బాపురెడ్డి, ప్రమోద్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మోహన్‌రెడ్డి, సాయిలు ఉన్నారు.

ఆర్థిక సాయం

రామారెడ్డి: బట్టు తండా గ్రామంలో రాత్రుల లక్ష్మణ్ పూరి గుడిసె అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దికుంట నర్సాగౌడ్ బియ్యం, నగదును బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి రాతుల, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ సల్మాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్ నాయక్, మండల ఎస్టీ సెల్ బోజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సంబంధిత ధ్రువీకరణపత్రాలు లేని వారికి, సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించని వారికి జరిమానాలు విధించారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. ఏఎస్సై సంజీవులు, కానిస్టేబులు, హోం గార్డులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



రామారెడ్డి: రెడ్డి పేట ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను గురువారం తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి పరిశీలించారు. రెడ్డిపేట ప్రభుత్వ పాఠశాల పనులను ప్రారంభించిన తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి పనుల పురోగతిని తెలుసుకున్నారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయానికి గ్రామ పంచాయతీల నుంచి రావాల్సిన బకాయిలను చెల్లించాలని గ్రంథపాలకుడు రాజలింగం కోరారు. ప్రజల నుంచి వసూలు చేసిన ఇళ్ల బిల్లుల నుంచి 8 శాతం గ్రాంటును గ్రంథాలయానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. సుమారు రూ.5 లక్షలకు పైగా బకాయిలు రావాల్సి ఉందన్నారు. ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించేలా చూడాలని కోరారు.

డీసీసీబీ మేనేజర్‌కు లోన్ రికవరీ చాంపియన్ బహుమతి



లింగంపేట(ఎల్లారెడ్డి): ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి లోన్ రికవరీలో లింగంపేట ఎన్‌డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ కుమారస్వామి, రికవరీ చాంపియన్ ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాదు, కామారెడ్డి జిల్లాలో ఎన్‌డిసిసిబి లింగంపేట బ్రాంచ్ 2023–24 సంవత్సరంలో రూ. 3.90 కోట్లు రికవరీ చేసి డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి నాగభూషణం చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రుణాల రికవరికి సహకరించిన జీఎం సూర్యప్రకాష్, డీజీఎం శ్రీనివాస్, ఈజీఎం నాగరాజు, బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం



బిచ్కుంద(జుక్కల్): రాజుల్లాలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యుడు విక్రం కుమార్ రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. 200 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఎంపీపీ అశోక్ పటేల్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తీరాం, ప్రకాష్, కొలావార్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అవస్థలు తప్పేదెన్నడో?

- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు
- ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికుల విజ్ఞప్తి



తహసీల్ కార్యాలయ ప్రాంగణంలో ఆధార్ కేంద్రం కోసం ఏర్పాటు చేసిన షెడ్

రాజంపేట: మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పంట విక్రయాలు, తదితర వాటికి ఆధార్ కార్డు తప్పనిసరి. అదే విధంగా ఆధార్ కార్డుకు సెల్ నంబర్ లింక్ చేసుకుంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత ఉంటుంది. రాజంపేటలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో పలువురు జిల్లా కేంద్రం కామారెడ్డికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సమయం వృథా కావడంతో పాటు ఆర్థికంగాను ఇబ్బందులు ఎదురౌతున్నాయి. గత ఏడాది రాజంపేటకు ఆధార్ కేంద్రం మంజూరు కావడంతో తహసీల్ కార్యాలయ ఆవరణలో స్వంత నిధులతో ప్రత్యేకంగా షెడ్డు వేసి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశాడు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు ఆధార్ కార్డులో చేర్పులు, మార్పుల కోసం, కొత్త ఆధార్ కార్డుల కోసం కామారెడ్డికి వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. గతంలో కమీషన్ ఆధారంగా ఆధార్ కేంద్రాలను నిర్వహించేవారు. ప్రస్తుతం నిబంధనలు మార్పు చేయడంతో ఆధార్ కేంద్రాల ఏర్పాటు ఆలస్యం అవుతోందని నిర్వాహకులు వాపోతున్నారు.

త్వరగా ఏర్పాటయ్యేలా చూడాలి



రాజంపేటలో ఆధార నమోదు కేంద్రం ఏర్పాటుకు పాలకులు స్పందించాలి. ప్రతి చిన్న పనికి కామారెడ్డి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్న పిల్లలకు కొత్తగా ఆధార్ కార్డు, ఇతరాత్రా పనుల నిమిత్తం తీసుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.

– సంతోష్, రాజంపేట

అధికారుల దృష్టికి తీసుకెళ్తా



ఆధార్ కేంద్రం ఏర్పాటు విషయమై ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా. ప్రస్తుతం అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం పరిష్కారానికి కృషి చేస్తా.

– అనిల్ కుమార్, తహసీల్దార్, రాజంపేట

ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం



కోటాల్‌పల్లిలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్,



నీళ్లు లేక ఎండిపోయిన వరి పంట

ఎండిన పంటలు

కామారెడ్డి రూరల్: కోటాల్‌పల్లి, నర్సన్నపల్లి గ్రామాల రైతుల పంట భూముల్లో ఉన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ రెండు నెలల క్రితం కింద పడిపోయిందని, ఈ విషయమై ట్రాన్స్‌కో అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఇద్దరి రైతులకు చెందిందని నర్సన్నపల్లికి చెందిన ఇంటెనుక సిద్దయ్య, జోనకంటి బాలయ్యలకు చెందిన 6 ఎకరాలకు నీరందిస్తుందని పేర్కొన్నారు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంతో పంట పొలాలు ఎండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ట్రాన్స్‌కో ఏఈ, లైన్‌మెన్‌కు విన్నవించినా నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని రైతులు కోరుతున్నారు.

చలివేంద్రం ఏర్పాటు



రాజంపేట: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ యువ నాయకులు కొప్పుల నరేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ నాయకులు డాక్టర్ ఇట్టం సిద్దరాములు, మండల అధ్యక్షులు యాదవరెడ్డి చేతుల మీదుగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు నరేష్, చలివేంద్రం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. చంద్రం, వీరన్న పటేల్, ఆముద నాగరాజు ఉన్నారు.

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు బీజేపీ ఘనతే



బోర్లంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



ఘన్‌పూర్‌లో..



భిక్కనూరులో ప్రచారం చేస్తున్న పాటిల్ సతీమణి

బాన్సువాడ రూరల్: బోర్లం గ్రామంలో బీజేపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్ల మాదిరి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌తో ఉచిత వైద్యం, ఉజ్వల యోజన కింద సిలిండర్లు, ప్రతి వ్యక్తికి నెలకు 6 కేజీల ఉచిత బియ్యం, రైతులకు పెట్టుబడి సాయంలాంటి పనులు చేసిందన్నారు. దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే మూడోసారి కూడా మోదీని ప్రధాని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేతలు గొబ్బురు సాయిరెడ్డి, డాక్టర్ బాపురెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, వడ్ల రాములు, పుట్టి శేఖర్, మంద దత్తు, కాదిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో తమిళనాడు బీజేపీ నేతలు

మాచారెడ్డి: బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీజేపీ మండల నాయకులతో కలిసి తమిళనాడు నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. రాజఖాన్ పేట, ఘన్‌పూర్, సోమారంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు సురేష్, నాయకులు భరత్ యాదవ్, పుట్టకొక్కుల నర్సింలు, హారిక ఉన్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): రుద్రారం, మల్కాపూర్, వెల్లుట్ల, బిక్కనూర్ గ్రామాలలో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎస్ఎన్‌రెడ్డి, బాలకిషన్, సతీష్ తదితరులున్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సతీమణి అరుణ పాటిల్ గురువారం భిక్కనూరు, రామేశ్వర్‌పల్లిలలో ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సంధ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

లింగంపేట(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మైనార్టీ రాష్ట కార్యదర్శి రఫియోద్దిన్ అన్నారు. గురువారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో గడప గడపకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట ఖాసిం, ప్రసాద్ గౌడ్, లక్ష్మణ్, తదితరులున్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గురువారం కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్యాంరావు, రాజేందర్‌రావు, అఖిల్‌రావు, రాంరెడ్డి, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గయాజుద్దిన్, షేకావత్, రఫిక్ ఉన్నారు.



లింగంపేట: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): నెమ్లిలో గురువారం కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ..కాంగ్రెస్ పాలనతోనే నిరుపేదలకు లబ్ధి జరుగుతుందన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని పలు గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ పార్టీ గుర్తులకు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని వర్గాలకు న్యాయం

బాన్సువాడ రూరల్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నార్ల రత్నకుమార్ అన్నారు. గురువారం ఆయన బాన్సువాడ పట్టణంలోని పలు వార్డులతో హన్మాజీపేట్, కొనాపూర్, బోర్లం, ఇబ్రాహింపేట్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ప్రచారాలు పోటాపోటీగా కొనసాగాయి. కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఇంటింటికి తిరిగి, ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేసి ఓటు వేయాలని కోరారు. సీనియర్ నాయకులు మల్లికార్జున్ షెట్కార్, విఠల్ రెడ్డి, షేక్ పాషా, బీఆర్ఎస్ నాయకులు నాల్చార్ రాజు, బీజేపీ నాయకులు మల్లికార్జున్, శ్రీధర్ పంతుల్ తదితరులు పాల్గొన్నారు.



నెమ్లిలో ..



సుల్తాన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మల్లికార్జున్



బిచ్కుందలో కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

భవిష్యత్తుకు బంగారు బాటగా తీర్చిదిద్దుకోవాలి



కామారెడ్డి టౌన్: విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి అన్నారు. జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాల వార్షికోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంతో కష్టపడితేనే ముందుకు వెళ్తామన్నారు. కళాశాల డైరెక్టర్ ఆర్. హరిస్మరణ్‌రెడ్డి, బాలాజీరావు, ప్రిన్సిపాల్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని పాఠశాలల్లో చేర్చొద్దు



కామారెడ్డి రూరల్: అనుమ తి లేని బడుల్లో పిల్లలను చే ర్పించవద్దని కామారెడ్డి ఎంఈవో ఎల్లయ్య అన్నారు. కా మారెడ్డి పట్టణంలో రోస్‌వు డ్, చాంపియన్ హైస్కూల్, నారాయణ హైస్కూల్, హర్ష్ స్కూల్, న్యూటన్ హై స్కూళ్లకు ప్రభుత్వ అనుమతి లేదని, ఈ స్కూళ్లల్లో విద్యార్థులను చేర్పిస్తే తాము ఎలాంటి బాధ్యత వ హించమని, పిల్లల తల్లిదండ్రులు గమనించాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న అనుమతులు లేని స్కూల్‌కు సంబంధించి అ డ్మిషన్లు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందన్నా రు. గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చే ముందు మండల విద్యాశాఖధికారిని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

ఇంటింటికి సంక్షేమ ఫలాలు





లింగంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.. మద్దికుంటలో .. ఎంపీపీ దశరథ్‌రెడ్డి

లింగంపేట(ఎల్లారెడ్డి): పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు దివిటి రమేశ్ వెల్లడించారు. పోల్కంపేట, ఎక్కపల్లితండా తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. నాయకులు రాజశేఖర్‌రెడ్డి, విఠల్, శ్రీకాంత్, ముదాం సాయిలు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ రామారెడ్డి ఎంపీపీ దశరథ్ రెడ్డి గురువారం మద్దికుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మద్దికుంట ఎంపీటీసీ రాజేందర్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, గ్రామ అధ్యక్షుడు గజ్జల శంకర్, తదితరులు పాల్గొన్నారు

బాన్సువాడ రూరల్: బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దుద్దాల అంజిరెడ్డి గురువారం సోమేశ్వర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. అలాగే ఇబ్రాహింపేట్ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాలెపు నారాయణరెడ్డి మాట్లాడారు. నాయకులు దేవారం నారాయణరెడ్డి, సాయిరెడ్డి, రాజిరెడ్డి, సాయిలుయాదవ్ పాల్గొన్నారు.



బాన్సువాడలో ప్రచారం చేస్తున్న నాయకులు

బాన్సువాడ : డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సతీమణి సోనీరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య కాలనీ, శాంతినగర్, సంగమేశ్వర కాలనీల్లో ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి గాలి అనీల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలు ప్రతిమారెడ్డి, అనిత, లక్ష్మి, అనూష తదితరులు ఉన్నారు.

ఓటుతో రాజ్యాంగాన్ని కాపాడుకోండి



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

గాంధారి(ఎల్లారెడ్డి): ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే పార్టీల అభ్యర్థులకే ఓటు వేయాలని, రాజ్యాంగాన్ని మార్చే పార్టీల అభ్యర్థులకు ఓటు వేయొద్దని, పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జిల్లా సభ్యులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివరాం, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, తదితరులు మాట్లాడారు. ప్రధాన మంత్రి మోదీ దేశాన్ని ఉన్నత వర్గాలకు, కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తేస్తారని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని వారు కోరారు.

‘ప్రమాదంలో భారత రాజ్యాంగం’ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జిల్లా కేంద్రంలో ఆవిష్కరిస్తున్న నాయకులు

బాన్సువాడ: ‘ప్రమాదంలో భారత రాజ్యాంగం’ కర పత్రాలను గురువారం బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. రాజ్యాంగం మార్చే ప్రభుత్వం కావాలా? ఓబీసీ కులాధారిత జనగణన ప్రభుత్వం కావాలా? అనేది ఓటర్లు ఆలోచించి ఓటేయాలని కోరారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది పార్లమెంట్ ఎన్నికలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, నాయకులు మంజులారెడ్డి, ప్రతాప్‌సింగ్, అంజాద్‌ఖాన్ తదితరులున్నారు.

కామారెడ్డిలో..

కామారెడ్డి టౌన్: ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు అంబేడ్కర్ విగ్రహం వద్ద ‘ప్రమాదంలో భారత రాజ్యాంగం’ కరపత్రాలను నాయకులు గురువారం ఆవిష్కరించారు. రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంబేడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లన్న, జిల్లా అధ్యక్షుడు గంగారాం, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, తదితరులున్నారు.

మృతిచెందిన రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలి



కామారెడ్డి రూరల్: రేషన్ డీలర్లు మృతి చెందితే ప్రభుత్వం వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లద్దూరి లక్ష్మీపతియాదవ్ డిమాండ్ చేశారు. భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ విజయలక్ష్మి, బీబీపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన వెంకటేశం రేషన్ డీలర్లు మృతి చెందగా గురువారం కామారెడ్డి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొరిశెట్టి రాజు, నాగం సురేందర్, కామారెడ్డి డివిజన్ అధ్యక్షుడు ముత్యపు సిద్ధిరాములు, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు విజయ్, జిల్లా కోశాధికారి అన్నం ప్రభాకర్, బీబీపేట మండల అధ్యక్షుడు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ సిబ్బందికి రక్షణ కల్పించాలి



కామారెడ్డి అర్బన్: ఉపాధి హామీ పథకం కూలీలు క్షేత్ర స్థాయి సిబ్బందితో దురుసుగా మాట్లాడుతూ భౌతిక దాడులకు దిగుతున్నందున తగిన చర్యలు తీసుకోవాలని, రక్షణ కల్పించాలని ఉపాధి హామీ సాంకేతిక సహాయకుల సంఘం నాయకులు గురువారం డీఆర్‌డీవో చందర్ నాయక్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తమ బాధలను వివరించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలు సమయపాలన పాటించకపోవడం, ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేయకుండా కూలి తక్కువ వస్తున్నాయని గొడవలకు దిగడం సాధారణమైందన్నారు. మరోవైపు ఉన్నతాధికారులు, నాయకుల ఒత్తిళ్లు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షుడు సరంపల్లి కృష్ణాగౌడ్, ప్రతినిధులు బలరామ్, రాజు, తదితరులున్నారు.